AION-TECH
SOLUTIONS LIMITED
(Formerly known as Goldstone Technologies Limited)

Registered Office :
9th Floor, Block 1, My Home Hub,
Hitech City, Madhapur,
Hyderabad, Telangana - 500 081.
Phone : +91 9281119436
URL : www.aiontech.ai
GSTIN : 36AAACG7478F1ZF
CIN : L72200TG1994PLC017211
E-mail Id : corporate@aiontech.ai

November 13, 2025

The Secretary **National Stock Exchange of India Limited** Exchange Plaza, Plot C/1, G-Block, Bandra – Kurla Complex, Bandra (E), Mumbai – 400 051. Scrip Code: **GOLDTECH**	The Secretary, **BSE Limited** Phiroze Jeejeebhoy Towers, Dalal Street, Mumbai – 400 001 Scrip Code: **531439**

Dear Sirs,

Sub: Newspaper cuttings of published financial results for Second Quarter & Half Year ended September 30, 2025

Pursuant to Regulation 47 read with Regulation 33, we enclose copies of the newspaper advertisements published in the Business Standard (English) and in Nava Telangana (Telugu), on November 13, 2025 regarding the Un-audited Standalone & Consolidated Financial Results for the Second quarter & Half year ended September 30, 2025.

The information is also being made available on the website of the Company www.aiontech.ai.

Kindly take the aforementioned submissions on your records.

Thanking You.

Yours faithfully,
For AION-TECH SOLUTIONS LIMITED
(Formerly Known as Goldstone Technologies Limited)

ADALAT SRIKANTH
Digitally signed by ADALAT SRIKANTH
Date: 2025.11.13 14:45:44 +05'30'

AION-TECH SOLUTIONS LIMITED

Adalat Srikanth
Company Secretary & Compliance Officer
Mem. No. F7101

Encl: a/a

రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం

- రవాణా శాఖలో నిరంతర పర్యవేక్షణ
- జిల్లా స్థాయిలో 33 బృందాలు, రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్స్
- నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు
- పెనాల్టీతోపాటు ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్
- రోడ్ సేఫ్టీపై ప్రజల్లో విస్తృత అవగాహన
- మహిళలకు ఆటో అనుమతులు ఇచ్చేందుకు సానుకూలత : రవాణాశాఖ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా రవాణా శాఖలో నిరంతర పర్యవేక్షణ ఉండేలా కార్యాచరణ ప్రణాళికను కఠినతరం చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణ కోసం జిల్లా స్థాయిలో 33 బృందాలు, రాష్ట్ర స్థాయిలో మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా వాహన నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై పెనాల్టీతోపాటు ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రోడ్ సేఫ్టీ మంత్‌పై ప్రజల్లో విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని చెప్పారు. మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి మహిళా ఆటో అనుమతులు ఇచ్చేందుకు సానుకూలత వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో రవాణా శాఖపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ విధిగా ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఆ రోజు చేయాల్సిన పర్యవేక్షణ ప్రాంతాలపై ఆయా బృందాలకు ఉదయం ఆరు గంటలకు రవాణా శాఖ ఉన్నతాధికారుల నుంచి సమాచారం తెలపాలని కోరారు. ముఖ్యంగా ఓవర్ లోడింగ్ లారీలు, బస్సులు, మినరల్ (ట్రాన్స్‌పోర్ట్‌లో ఇసుక, ఫ్లైయాష్, రాళ్లు, బిల్డింగ్ మెటీరియల్స్), వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్, చలానాలపై ఈ పర్యవేక్షణ బృందాలు తనిఖీలు చేస్తాయని వివరించారు. వాటికి అదనపు పెనాల్టీతోపాటు వాహనాలను సీజ్ చేసేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక్కో బృందంలో డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐ ఇతర సిబ్బంది ఉంటారని వివరించారు. గత నెలలో రద్దు చేసిన చెక్ పోస్టుల్లో పనిచేసిన సిబ్బందిని కూడా ఈ తనిఖీల్లో పనిచేసేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ బృందాలు ప్రయాణికులతో వెళ్తున్న బస్సులు, వ్యవసాయ సంబంధిత ట్రాక్టర్లపై వేధింపులకు గురి చేయొద్దని ఆదేశాలు జారీ చేశారు.

పర్యవేక్షణ మార్గదర్శకాల్లో ప్రధానంగా

జేటీసీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయడానికి జిల్లాల నుంచి ఎంవీఐ, ఏఎంవీఐలను నెలవారీ రొటేషన్ ప్రాతిపదికగా ఆకస్మిక తనిఖీ చేయడానికి ఈ స్క్వాడ్‌ను ఉపయోగిస్తారు. జేటీసీ-హైదరాబాద్, డీటీసీలు ప్రభుత్వ సెలవు దినాలతోసహా అన్ని సమయాల్లో కనీసం ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం రోడ్డుపై ఉండే విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను మోహరించేలా చూసుకోవాలి. హైదరాబాద్‌లోని జేటీసీ, రంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, సంగారెడ్డి డీటీసీలు ప్రతి వారం కనీసం రెండుసార్లు అంతర్రాష్ట్ర కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై తనిఖీలు నిర్వహించేలా యాక్షన్ ప్లాన్ రూపొందించాలి. ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ముఖ్యంగా భారీ వస్తువుల వాహనాలు, బస్సులు ఎల్లప్పుడూ సీజ్ చేయబడతాయి. ఓవర్ స్పీడ్ వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఓవర్‌లోడ్ గూడ్స్ వాహనాలను ఎల్లప్పుడూ సీజ్ చేయాలి. ముఖ్యంగా సీసీ బస్సులు, బహుళ ఈ-చలాన్లు/ఓనర్లు ఉన్న భారీ వస్తువుల వాహనాలను స్వాధీనం చేసుకుంటారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా తిరిగే వాహనాలు, ముఖ్యంగా భారీ, మధ్య తరహా వస్తువుల వాహనాలు ప్రయాణీకుల వాహనాలు, విద్యాసంస్థల బస్సులు సీజ్ చేయబడతాయి. వస్తువుల వాహనాల్లో ఓవర్‌లోడింగ్ వాహనాలను స్వాధీనం చేసుకోవాలి. సంబంధిత అధికారులు ప్రారంభ పాయింట్ల వద్దనే ఓవర్‌లోడింగ్ ముప్పును అరికట్టడానికి అమలు ప్రణాళిక వేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మైనింగ్ విభాగానికి ఓవర్‌లోడెడ్ వాహనాల వివరాలను కూడా తెలియజేస్తుంది. టిప్పర్లు, ఓపెన్ ట్రాలీ వాహనాలు వస్తువుల వాహనాలు దుమ్ము దులపకుండా టార్పాలిన్‌తో సరిగ్గా కప్పబడి వాహనాలపై చర్యలు, సీసీ బస్సుల్లో సీట్ల మార్పు, అత్యవసర నిష్క్రమణను నిరోధించడం వంటి అనధికార మార్పులు చేస్తే చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిట్‌నెస్ గడువు ముగిసిన ఈఐబీల జాబితాను సేకరించి, రోడ్డుపై తిరుగుతున్నట్టు కనిపిస్తే వాటిని స్వాధీనం చేసుకోవాలని చెప్పారు. గత వారం చేవెళ్ల బస్సు ప్రమాదం అనంతరం నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై తీసుకున్న చర్యలపై మంత్రి ఆరా తీశారు. వారం రోజుల వ్యవధిలో 2,576 వాహనాలపై కేసులు నమోదు చేశామని వివరించారు. ఇందులో ఓవర్ లోడ్‌తో వెళ్తున్న 352 లారీలు, 43 బస్సులపై కేసులు నమోదు చేశారు. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు వేగవంతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. రవాణా శాఖ సిబ్బందికి ప్రతి 30 మందికి ఒక బ్యాచ్ చొప్పున శిక్షణ ఇవ్వాలని సూచించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి మహిళా ఆటో అనుమతులు ఇచ్చేలా కార్యాచరణ తీసుకోవాలని చెప్పారు. వచ్చే రోడ్ సేఫ్టీ మంత్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఇన్నోవేటివ్ కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. పిల్లల అవగాహన పార్కులను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత వైద్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, కమిషనర్ ఇలంబర్తి, జేటీసీలు రమేష్, చంద్రశేఖర్, శివలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఆరోపణలు

- నోరు అదుపులో పెట్టుకోండి : మంత్రి వాకిటి శ్రీహరి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారనీ, నోరు అదుపులో పెట్టుకోకుంటే ప్రజలు తగినరీతిలో బుద్ధి చెబుతారని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ నాయకులు రాజ్యాంగం గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉందనీ, ప్రజాస్వామ్యం గురించి వారు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ చేసినట్టు తామూ చేస్తే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు జైళ్లో ఉండేవారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజల తీర్పు తమకు అనుకూలంగా లేదని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు తమపై దుమ్మెత్తి పోస్తున్నారని తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛగా జరిగాయన్నారు.

అమర జ్యోతి కేంద్రాన్ని ప్రారంభించండి

- సీఎంకు ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ చిన్నారెడ్డి వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సచివాలయం ఎదురుగా నిర్మించిన అమరవీరుల స్మారక కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన అమర వీరుల స్మారక కేంద్రాన్ని సందర్శించారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అమరులైన తొలి, మలి దశ ఉద్యమకారుల స్మారకం కోసం నిర్మించిన అమర జ్యోతి కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఫౌండర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ గంటా జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.